**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం:**

**తేది: 18 సెప్టెంబరు, 2018,**
**విజయవాడ.**

## అక్రమ అరెస్టులకు ఖండన

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులను నిర్బంధం ప్రయోగించి అక్రమ అరెస్టులు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్రంగా ఖండిస్తున్నది.

2004 తరువాత నుండి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సిపిఎస్) విధానాన్ని అమలు చేయాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయానికి వ్యతిరేకంగా దీర్ఘకాలంగా వివిధ రూపాల్లో శాంతియుతంగా ఆందోళనలు, నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులను ముందస్తు అరెస్టులు చేశారు. కొందరిని పాఠశాలల్లోను, మరికొందరిని ఇళ్ళ దగ్గర అరెస్టు చేయడమే కాక చెక్‌పోస్టులు పెట్టి బస్సుల్లో ప్రయాణిస్తున్న వారిని సైతం బలవంతంగా దింపివేసి తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. ఈ రోజు విజయవాడలో ఫ్యాప్టో చైర్మన్ బాబురెడ్డి, యుటిఎఫ్ అధ్యక్షులు సాబ్జీ, మాజీ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర్లు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సహా రాష్ట్ర వ్యాప్తంగా 20000 మందిని అరెస్టు చేశారు. అరెస్టైన వారిని పరామర్శించడానికి వెళ్ళిన ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వరరావు, వి.బాలసుబ్రమణ్యం, వై.శ్రీనివాసులురెడ్డి, కత్తి నరసింహారెడ్డిగార్లను కూడా అరెస్టు చేసి వేరు వేరు పోలీసుస్టేషన్‌లకు తరలించారు. శాసన మండలి జరుగుతున్న సందర్భంగా చర్చకు రాకుండా చేయడమే కాకుండా వారిని అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికం, చట్ట విరుద్ధం.

ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా వంతపాడుతోంది. ఉద్యోగులు, వారి కుటుంబ ఆర్థిక భద్రత కోసం ఉద్దేశించబడిన పెన్షన్‌ను కార్పొరేట్లకు అప్పగించి వారి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు సిపిఎస్‌ను రద్దు చేస్తానని వాగ్దానం చేసి మాట తప్పి ఇప్పుడు బిజెపి బాటలోనే నిర్బంధంగా ఉద్యమాన్ని అణచాలని చూస్తున్నారు.

గత అసెంబ్లీ సమావేశాల్లోనే సిపిఎస్‌పై చర్చ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ ఊసెత్తలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన మోసపూరిత వైఖరిని విడనాడాలి. సిపిఎస్‌ను తక్షణం రద్దు చేయాలి. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి